# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

శనివారం,ఏప్రిల్,20,,2024 పేజీలు : 8


### మేము విలేకరులమంటూ తిరుగుతున్న గడ్డమిది వాసుపై కేసు నమోదు

అల్వాల్, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్): ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మేము విలేకరులం అంటూ తిరుగుతున్న ముఠా పై పిర్యాదు అందినదని అల్వాల్ పోలీసులు తెలిపారు. శుక్రవారం అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిని అని చెప్పుకుంటూ అల్వాల్ తదితర ప్రాంతాలలో తిరుగుతున్న గడ్డమీది వాసుపై కేసు నమోదు చేశామని, అతనిపై విచారణ చేపట్టామని ఆల్వాల్ పోలీసులు పేర్కొన్నారు. వార్తలు రాస్తూ, అధికారుల పైన ఓ విలేఖరి పైన ఆధారాలు లేకుండా వార్తలు రాయడంతో ప్రెస్ క్లబ్ సభ్యులు ఫిర్యాదు చేశారు.

# మోడీతోనే అభివృద్ధి సాధ్యం - బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిమయం

**- డైనమిక్ వినోద్ రావును గెలిపిస్తే కృతజ్ఞతగా మళ్ళీ ఖమ్మం వస్తా.. - కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్-**

**బీజేపీ గోల్డెన్ ప్రభుత్వం కావాలో, కాంగ్రెస్ రోల్డ్ గోల్డ్ కావాలో ప్రజలే తేల్చుకోవాలి : తాండ్ర వినోద్ రావు**







ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) : కొన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ఈ దేశానికి చేసింది శూన్యమని, దేశం యావత్తు నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. పేదరికం నిర్మూలిస్తామని నెహ్రూ, ఇందిర, రాజీవ్ చెబుతూ వచ్చినా ఏమీ చేయలేకపోయారని, మోడీ గత పదేళ్ళలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చారని అన్నారు. ఖమ్మం పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ వేసిన సందర్భంగా ఖమ్మం పట్టణంలో శుక్రవారం జరిగిన భారీ రోడ్ షో లో పాల్గొని రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ కళారూపాల ప్రదర్శనల నడుమ జై శ్రీరామ్, జై భారత్, జై మోడీ నినాదాలతో ఖమ్మం పట్టణం హోరెత్తింది. సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రత్యేక చాపర్ లో సికింద్రాబాద్ నుంచి వచ్చిన రాజ్ నాథ్ కు వినోద్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ధర్మారావు, ప్రేమెందర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్, ప్రభారీ శ్రీకాంత్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాకారుల సందడి మధ్య ఎర్రటి ఎండలో రోడ్ షో సాగింది. పూలతో ముస్తాబైన ప్రచారరథంపై నుంచి నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ జిల్లా పరిషత్ సెంటర్ వరకూ ఉత్సాహభరితంగా సాగిన ర్యాలీలో పాల్గొన్నారు. జడ్పీ సెంటర్ లో అశేష జనవహినినుద్దేశించి కేంద్ర రక్షణశాఖ మంత్రి ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర ఎంతో ఉందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, అలాంటి చెడ్డ ప్రభుత్వాన్ని ఇంటికి పంపినందుకు తెలంగాణ ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. అవినీతి, కుంభకోణాల విషయంలో బీఅర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని చెప్పారు. పదేళ్ల మోడీ పాలనలో ఒక్కరూ ప్రభుత్వాన్ని వేలెత్తి చూపలేరని అన్నారు. మోడీ ది చెప్పింది చేసే ప్రభుత్వం అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. 370 అధికరణను, ట్రిపుల్ తలాక్ లను రద్దుచేస్తామని మాటిచ్చి ఆ పనులు చేశామని, అయోధ్యలో రామాలయాన్ని నిర్మిస్తామని చెప్పి నిర్మించామని ఆయన గుర్తుచేశారు. తాజా మానిఫెస్టో లో పేర్కొన్నట్లు ఉమ్మడి పౌరస్మృతిని తెచ్చితీరతామని ఆయన స్పష్టంచేశారు. అంతర్జాతీయ యవనిక మీద భారత్ గొప్ప పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఖమ్మం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుపై రాజ్ నాథ్ సింగ్ ప్రశంసలు కురిపించారు. వినోద్ రావు డైనమిక్ అభ్యర్థి అనీ, సేవారంగంలో ఆయన కమిట్మెంట్ తిరుగులేనిదని అభినందించారు. వినోద్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కృతజ్ఞతలు చెప్పడానికి మళ్ళీ ఖమ్మం వస్తానని ఆయన మాటిచ్చారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ... ఖమ్మం అభివృద్ధి చెందాలంటే ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. బీజేపీ గోల్డెన్ ప్రభుత్వం కావాలో, కాంగ్రెస్ రోల్డ్ గోల్డ్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. ఢిల్లీలో తల్లి, కొడుకు, కూతురు కాంగ్రెస్ ను ఏలుతుంటే, ఖమ్మం లో ఒక డిప్యూటీ సీఎం తన భార్యకు టికెట్ అడుగుతుంటే, ఇద్దరు మంత్రుల్లో ఒకరు తన కుమారుడికి, మరొకాయన తమ్ముడికి టికెట్ కావాలని కోరుతున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి బీజేపీ ఎంపీ తోనే సాధ్యమని ఆయన చెప్పారు. ర్యాలీనుద్దేశించి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పథంలో భారత్ ను పరుగులు పెట్టిస్తున్న ఘనత మోడీ దే అన్నారు. వినోద్ రావును మెజారిటీ తో గెలిపించాలని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్ షో లో పాల్గొన్నారు.





# కురిసిన చిరుజల్లులు

**పగలంతా మండే ఎండలు, సాయంత్రం చల్లబడిన వాతావరణం**
**చల్లబడిన వాతావరణంతో ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలు**
**మండుతున్న ఎండల నుండి లభించిన ఉపశమనం**
**భారీ ఉరుములు, మెరుపులతో కురిసిన వాన**







ప్రజాదర్బార్, యాచారం, ఏప్రిల్ 19: తెలంగాణ రాష్ట్రంలో గత రెండు నెలలుగా మండుతున్న ఎండల నుండి ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కానీ తొలకరి చిరుజల్లులు ముందుగానే కురియటంతో ప్రజలు కొంతమేరకు ఉపశమనం పొందారు అని చెప్పుకోవచ్చు. శుక్రవారం రోజు పగలంతా ఎండ దంచి కొట్టిన సాయంత్రానికి వాతావరణమంతా ఒక్కసారిగా చల్లబడి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాల్లో భారీ ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. ఎండ నుండి ఉపశమనం లభించిందని సంతోషపడాలో లేక అకాల వరాల వల్ల చేతికొచ్చిన పంట నేల పాలు అవుతుందని బాధపడాలో తెలియని పరిస్థితుల్లో రైతన్నలు ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ శుక్రవారం రోజు కురిసిన వర్షంతో ప్రజలంతా భారీ ఎండల నుండి ఉపశమనం లభించిందని సంతోషపడుతున్నారు. ఇక చిన్నారులు అయితే కురుస్తున్న వర్షంలో తడుస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది 40 డిగ్రీలకు పైగానే ఎండలు దంచి కొట్టాయి ఈ ఎండలతో బయటకు రావాలంటేనే జనం కొంతమేరకు భయపడ్డారు. ముఖ్యంగా చిన్నారులు వృద్ధులు అయితే ఈ ఎండను తట్టుకోలేకపోయారని చెప్పుకోవచ్చు. ఈ ఏడాది వర్షాలు ఇదేవిధంగా పుష్కలంగా పడితే అడుగంటిపోతున్న భూగర్భ జలాలు మళ్లీ ఎప్పటిలాగే తడిసి అటు రైతన్నలకు ఇటు ప్రజలకు నీటి కొరత ఉండదని చెప్పుకోవచ్చు. కొన్ని ప్రాంతాలలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో తాగునీటి సమస్య కూడా ఏర్పడింది ఇక కురిసిన ఈ అకాల వర్షంతో అందరిలో నీటిపై కొంత ఆశ చిగురించిందని చెప్పుకోవచ్చు. మరి ఈ ఏడాది రాబో వర్షాకాలంలో భారీ వర్షాలు కురుస్తాయో లేదో మనమంతా మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# ఖమ్మంలో ఈ సారి కమలమే : పొంగులేటి సుధాకర్ రెడ్డి

## - నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) : ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక – తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు. బీజేపీ ఖమ్మం అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ వారి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ... నామినేషన్ వేసిన వినోద్ రావుకి అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందనీ, ఎన్డీఏ పొందే 400 పై చిలుకు నియోజకవర్గాల్లో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అయిదవ స్థానంలో ఉందని, మూడోసారి బీజేపీకి ఓటు వేసి ప్రధానిని చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మనదేశం మూడవ స్థానానికి వెళ్తుంద న్నారు. వినోద్ రావు మాట్లాడుతూ... అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీని మళ్ళీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు. తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి ముందు వినోద్ రావు కుటుంబ సమేతంగా పట్టణంలోని శ్రీ స్థంబాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో ఖమ్మం ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ, రంగారావుతో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# రెండవ రోజు ఒక నామినేషన్

ఆదిలాబాద్ , ప్రజా దర్బార్, ఏప్రిల్ 19:లోక్ సభ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా శుక్రవారం అదిలాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి రెండవ రోజు ఒక నామినేషన్ దాఖలయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా తెలిపారు. కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగు ణ తరపున ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఇంఛార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ ఇంఛార్జి ఆడె గజేందర్, సీనియర్ పాత్రికే యులు కరీం , కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆదివాసి శ్రీలేఖ ఒక కాపీ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

# నర్వలో ఘనంగా కుస్తీ పోటీలు

## కుస్తీ పట్టిన యువ మహిళలు



నిజాంసాగర్(జుక్కల్)ఏప్రిల్ 19, ప్రజాదర్బార్:మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి జాతర ఉత్సవాలను పురస్కరించుకోని కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం కొబ్బరికాయ కుస్తీ నుండి ప్రారంభమై రెండు తులాలు వెండి, రెండున్నర తులాల వెండి, మూడు తులాల వెండి, ఐదుతులాల వెండి కడియం కుస్తీతో కుస్తీ పోటీలు ముగిశాయి. కుస్తీ పోటీలు జరుగుతున్నాయని సమాచారం తెలుసుకుని వరంగల్, మహిబూబ్ నగర్ జిల్లాకు చెందిన యువ మహిళా కుస్తీ వీరులు పోటీలలో పాల్గొని కుస్తీ పట్టారు.ఎండలో లెక్క చేయకుండా చుట్టుపక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కుస్తీ పోటీలను శ్రద్ధగా చూశారు.సింగల్ విండో వైస్ చైర్మన్ గోట్టంనర్సింలు,గ్రామ నాయకులు రాజేశ్వర్ గౌడ్,గోరుగంటి రాములు,గొల్ల గోపాల్, సుదర్శన్, సిరిగిరి గంగారాం, వ్యాపారవేత చింతల సం తోష్ కుమార్,కారోబారి జంగం ప్రభాకర్ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు

వెల్దండ: ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) వెల్దండ మండల పరిధిలోని ఉమ్మడి పోతపల్లి గ్రామపంచా యతీ పరిధిలో సిలోని బావితండాకు చెందిన యువకులు కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ విజయం ఖాయమని అన్నారుమండల అధ్యక్షులు కురిమిద్దె యాదగిరి మాజీ ఎంపిటిసి జంగయ్య యాదవ్ బూత్ అధ్యక్షుడు రమేష్ హేమ్లు నాయక్ మల్లేష్ శ్రీహరి నితిన్ నాగేష్ కుమార్ ఆర్ కుమార్ శ్రీకాంత్ ఆర్ మల్లేష్ కిరణ్ ఆర్ శ్రీకాంత్ మల్లేష్ మహేష్ పెద్దయ్య తదితరులు పార్టీ లో చేరారు

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..



## వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

శాయంపేట, ఏప్రిల్ 19 (ప్రజాధర్బార్): శాయంపేట మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక సందర్భంగా.. అధ్యక్షులు కాళేశ్వరం నర్సయ్య, కార్యదర్శి రంగు శ్రీధర్ గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, బొల్లారం ప్రధాన కార్య దర్శి బొల్లారం సదయ్య లని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని సూచించారు. వీరితో పాటు గ్రేటర్ వరంగల్ ఉపాధ్యక్షులు బోడిగె శ్రీను, టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు గన్ను సంతోష్ కుమార్, శాయంపేట ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కొమ్ముల సతీష్, బలిజె వేణు వున్నారు

# ఎండ తీవ్రత ఎక్కువగావుంది.. "ఉపాధిహామీ" కూలీలు జాగ్రత్త...

## - ఫీల్డ్ ఫెసిలిటేటర్ కల్పన.

శాయంపేట : ఏప్రిల్ 19 (ప్రజాధర్బార్): ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎండ కాకముందే పని ముగించుకొని ఇళ్లలోకి వెళ్లాలని ప్రజ్వాల్ (ఎఫ్ పీసి ఎల్ ) కల్పన శుక్రవారం ఉపాధి హామీ కూలీలకు సూచించారు. శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. కూలీ పనులు త్వరగా ముగించుకొని ఇంటికి చేరుకోవాలన్నారు. అదే విధంగా నీరు నిదానంగా తాగాలి, చల్లని లేదా ఐస్ వాటర్ తాగడం మానుకోవాలి. ఎండలో ఉండి ఇంటికి వచ్చిన వెంటనే చేతులు, కాళ్ళు, కడుక్కోవద్దు. కడగడానికి లేదా స్నానం చేయటానికి ముందు కనీసం అరగంట వేచి వుండండి. ఈ ఏప్రిల్, మే మసాలాలో బాగా అలసిపోయినట్లు అయితే తక్షణమే చాలా చల్లటి నీటిని తాగడం ప్రమాదకరమని, పలు జాగ్రత్తలు వివరించి (ఓఆర్ఎస్) ప్యాకెట్స్ పంపిణి చేశారు.అదే విధంగా చెరువు మట్టి యొక్క ప్రాముఖ్యత వివరించి రైతులు అందరూ పంట భూములలో ఎక్కువ మొత్తం లో వేసుకోవాలని వివరించారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, దుగ్యల రాణి ఆశ వర్కర్, రైతులు బొంత రవీందర్, నర్ర వెంకటేష్, రమేష్, అశోక్,పాణి, ఈర్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# అధికారంలో లేమని అధైర్యపడొద్దు

**- కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టుదాం - తెలంగాణా ప్రయోజనాల కోసం గొంత్తెత్తి పోరాడుతా : నామా నాగేశ్వరావు- నామ అద్భుతమైన మెజార్టీతో గెలుస్తారు : పువ్వాడ - అజాత శత్రువు నామా - ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు**







ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) : అధికారంలో లేమని అధైర్యపడొద్దు... నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి... మీకు అన్ని విధాలా అండగా ఉంటా.. ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యలయంలో శుక్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు. గతంలో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీగా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు, రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు. అద్దగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నామ, పువ్వాడకు కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... నామ గెలుపు చరిత్రాత్మక%శ% అవుతుందని అన్నారు. నామ గెలుపు బీఆర్ఎస్ శిఖలో మరో కలికితురాయిగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతిసారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ... కాంగ్రెస్ మోసం నేపథ్యం లో ప్రజల్లో వచ్చిన మార్పును అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు. ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్టపడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలోని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రంపై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు. నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు. ఈ సమావేశంలో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం, తాళ్లూరి జీవన్, బచ్చు విజయ్ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాథపాలెం మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కుల సంఘాల రాష్ట్ర సదస్సు కు తరలిన జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 19 హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ కుల సంఘాల ,ఉద్యోగ సంఘాల సదస్సుకు కామారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల ముఖ్య నాయకులతో హైదరాబాద్ సదస్సుకు తరలివెళ్లినట్లు తెలిపారు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అణగారిన బీసీ కుల సంఘాల, ఉద్యోగ సంఘాల .సదస్సుకు రాజ్యసభ సభ్యుడు బీసీ కులాల ఆరాధ్య నాయకుడు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కుల సంఘాలు మరియు ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులు హాజరైనందుకు అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జనగణనలో కుల గణన చేయాలి పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి కేంద్రంలో 16 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ కేంద్రంలో బీసీల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు దేశవ్యాప్తంగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించాలని కోరారు బీసీ కుల సంఘాల మరియు ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులకుసదస్సు ను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో బీసీ సంఘాల ఉద్యోగ సంఘాల



నాయకులు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత మరియు జాతీయ బీసీ మహిళ జిల్లా అధ్యక్షురాలు మంజుల తో వాని. మైసని సంగ గౌడ్, శ్రవణ్ రాజు, రాజేందర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పెద్దపూర్ - వరంగల్ బస్సును పునరుద్దరణ చేయాలి..!



శాయంపేట, ఏప్రిల్ 19 (ప్రజాధర్బార్ ): పెద్దాపూర్ – వరంగల్ బస్సు సర్వీస్ ఆగిపోవడంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న శాయంపేట మండల ప్రయాణికులు. వెంటనే సర్వీస్ పునరిద్దించాలని శాయంపేట మండల దళిత సంఘ నాయకులు మారేపల్లి సుధాకర్ తెలిపారు . వరంగల్ కి వెళ్లాలంటే ప్రయాణికులకి తీవ్ర సమస్యగా మారిందన్నారు. వారు మాట్లాడుతూ.. ఆత్మకూర్ కి వెళ్లాలన్న ఇబ్బందులు ఎదుర్కోవలిసిన పరిస్థితి నెలకొందన్నారు. పెద్దపూర్ –వరంగల్ సర్వీస్ బస్ నడిచినప్పుడు రూట్ కి ప్రయాణికులు త్వరగా వారి గమ్యం చేరుకొనేవారని, ఇప్పుడు గంటల తరబడి, తిరిగి తిరిగి ప్రయాణికులు వారి గమ్యానికి చేరుకుంటున్నారని ఈ సమస్యతో రోజు మాదిరిగానే వరంగల్ కి వెళ్లే దినసరి కూలీలు, ప్రయివేట్ ఉద్యోగం చేసుకొనే వారికి తీవ్ర సమస్యగా మారిందన్నారు .. వెంటనే సర్వీస్ ని పునరిద్దించాలని ప్రయాణికులు కూడా కోరుకుంటున్నారని తెలిపారు

## నూతన వధూవరులకు దయాకర్ రెడ్డి ఆశీర్వాదం



ఖమ్మం/పాలేరు ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) : మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం లోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో రావుల వీరారెడ్డి కుమార్తె వివాహానికి, రేగులతండా లో ధరావత్ సంతూ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. అదేవిధంగా కూసుమంచి మండలం కొత్తతండా లో వడిత్య లచ్చు కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో, నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన ఆతుకూరి గోవిందు కుమారుని వివాహవేడుకలో పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన తూము మోహన్ రావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు.



## ఎలాంటి ప్రలోభాలకు ఓటర్లు గురి కాకుండా

# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**- జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు**

మహబూబాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్): ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లావ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు.మరియన్న, ఆధ్వర్యంలో ఈరోజు (తేదీ. 19. 04. 2024) శుక్రవారం మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో పలు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు




లొంగకుండా త్వరలో అనగా తేదీ. 13. 05. 2024 (సోమవారం) జరిగే పోలింగ్ లో పండుగ వాతావరణం లో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ కళాబృందం సారధులు రవీందర్ గౌడ్, బండ వెంకన్నతో పాటు, వారి బృందాలు, స్థానిక మహిళా సంఘం సభ్యులు, అంగన్వాడి టీచర్లు, మున్సిపాలిటీ, డి ఆర్ డి ఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికలు

# పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలి

**- మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) :లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను పకడ్బందీగా లెక్కించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్వన్సీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లోక్ సభ ఎన్నికల వ్యయ పరిశీలకులు సిద్దిపేట కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్ అధికారులు ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్సు, ఎస్ఎస్ టి తదితర నిఘా బృందాల ద్వారా సీజ్ చేసిన అక్రమ నగదు, లిక్కర్ రవాణా వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బృందాలన్నీ ఎన్నికల నిబంధన ప్రకారం పకడ్బందీగా పనిచేసి లోక్ సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు. అలాగే ఎన్నికలలో మద్యం, లిక్కర్ ప్రభావం చూపకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్పెండెన్స్ అబ్జర్వర్లు ఫీల్డ్ విజిట్ చేసి ఎస్ఎస్ టి, ఎఫ్ఎస్ టి బృందాల పనితీరును పర్యవేక్షించాలని వారి వద్ద గల రికార్డులను పరిశీలించి అక్రమంగా తరలించే మద్యం, మనీ గుర్తించి సీజ్ చేసేలా చూడాలని అన్నారు. అదేవిధంగా వీడియో సర్వేలను టీం లో ద్వారా సేకరించిన ఎన్నికల ర్యాలీలు, సభలు సమా వేశాల సందర్భంగా ఉపయోగించిన వస్తువులను వీడియో యు వింగ్ టీం ద్వారా గుర్తించి ఎలక్షన్ కమిషన్ రేట్ చార్ట్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలని, ఎక్స్పెండిచర్ షాడో రిజిస్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్ మరియు ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్ పరిశీలించి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు మరియు పెయిడ్ న్యూస్ లను గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా సి-విజిల్, 1950 కాల్ సెంటర్, ఎఫ్ఎస్ టి వెహికల్ జిపిఎస్ మంటరింగ్ సిస్టం లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మూర్తి, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, డిపిఆర్ఓ రవికుమార్, సమాచార శాఖ డీఈ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న 50 సెల్ ఫోన్లు స్వాధీనం

## భాదితులకు అందజేసిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్19(ప్రజాదర్బార్): జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న 50 మండి భాదితులకు శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సెల్ ఫోన్‌లు అందించడం జరిగింది. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైతే చాలా ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. చోరికి గురి అయిన లేదా పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల టెక్నాలజీ లను ఉపయోగించిందని,అయితే నూతనంగా సిఈఐఆర్( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) అనే అప్లికేషన్ ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఇట్టి అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో పోగొట్టుకున్న,




పడిపోయిన, మార్కెట్లలో దొంగతనం చేసిన మరియు ఇతర విధంగా పోగొట్టుకొని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కంప్లైంట్ చేసిన సుమారు రూ. 8,36,061 రూపాయల 50 సెల్ ఫోన్ లను సీసీఎస్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి సెల్ ఫోన్ లలో వికారాబాద్ సబ్ డివిజన్ నుండి 21, పరిగి సబ్ డివిజన్ నుండి 19, తాండూర్ సబ్ డివిజన్ నుండి 10 స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరైనా తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న, ఎవరైనా కొట్టేసిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో పిర్యాదు చేసి పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలిపారు. ఈ 50 సెల్ ఫోన్లను స్వాదినం చేసుకోవడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు బలవంతయ్య, అన్వర్ పాషా,ఎస్ఐ లు జయశంకర్, కృష్ణయ్య మరియు సిబ్బంది గోవింద్, సత్తయ్య గౌడ్, అంజప్ప, అలిమోద్దీన్, రాఘవేందర్ రెడ్డి, రవీందర్, రామకృష్ణ కి అభినందనలు తెలియజేస్తూ రివార్డ్స్ ఇవ్వడం జరుగుతుందని అని ఎస్పీ కోటిరెడ్డి వివరించారు.

## ప్రజాసేవ ప్రజల కొరకు చక్రియువసేన



మిర్యాలగూడ,ఏప్రిల్19(ప్రజాదర్బార్)మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ ఎనిమిదో వార్డు అంజయ్య షాప్ దగ్గర మురికి కాలువలు జామై డ్రైనేజీ లో నీరు ప్రవహించక మురికి నీరు రోడ్డుపై ప్రవహించడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతురాన్నే విషయాన్ని వార్డు ఇంచార్జ్ ఆంగోతు చక్రి నాయక్ దృష్టికి వచ్చిన వెంటనే సంబంధించిన అధికారులను మునిసిపల్ సిబ్బందిని పిలిపించి దగ్గర ఉండి పరిశీలించి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ తో పాటు వార్డు నాయకులు మున్సిపల్ కార్మికుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేశంపేట్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



షాద్ నగర్ 19 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- షాద్ నగర్ లోని కె ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రవి , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతుదారుల వాటదనం నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ చందాను అందజేయుతున్న అభిమానులు.ఆత్మీయ విరాళం

ఆమనగల్ ప్రతినిధి మార్చి 19 ప్రజా దర్బార్:నాగర్ కర్నూలు జిల్లా పార్లమెంటరీ సభ్యునిగా నామినేషన్ కొరకు పార్లమెంటు నియోజకవర్గంలో ఓటర్ల నుండి ఓటరు తన అభిమానంతో ఒక్క రూపాయి ఫోన్ పే ద్వారా గాని వేసినటువంటి డబ్బుల ద్వారా 17,500 వచ్చినందున దరఖాస్తు అభిమానులు పార్టీలకతీతంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని ప్రతి ఓటరు తన అభిమానంతో ఒక రూపాయి చందా వేయడంతో అందరూ నాపై ఉన్నటువంటి ప్రేమ అభిమానాలు చూడగానే పార్లమెంట్లో అందరి క్షేమం కొరకు మాట్లాడుతారని నమ్మకంతో అందరము ఆత్మీయ విరాళం అందజేశామని అందజేసిన వారిలో నాయకులు మాడుగుల బాలయ్య గౌడ్ మాజీ



మార్కెటింగ్ డైరెక్టర్ సురవల్ల సుభాష్ వెంగల్ రఘు తిరుమల రమేష్ శివకుమార్ కుర్ర ప్రసాద్ రమేష్ విట్టాయి పెల్లిరమేష్ శంకర్ తిరుమల కుమార్ తదితరులు ఆత్మీయ విరాళం అందజేశారు

## బీబీపాటిల్ గెలుపే లక్ష్యంగా పని చేస్తా

జహీరాబాద్, ప్రజాదర్బార్? : ఎంపి ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్? బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్? గెలుపే లక్ష్యంగా పని చేస్తామని బీజేపీ నాయకులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా అప్నా బూత్? మజ్బూత్? అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారంనాడు బీబీపాటిల్‌కు మద్దుతుగా మండలంలోని ఇప్పపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువు రు బీజేపీ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంలో, దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పెపల్లి రమేష్, ప్రభు, నగేష్, నాగప్ప, సునీల్ , ఆనంద్, శ్రీనివాసరెడ్డి. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులు కాపాడుతున్న కాంగ్రెస్కు ఓటు వేయండి

### - కాంగ్రెస్ ఎస్టి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ కొముురం కోటేశ్వర్



బోథ్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 19,2024 ఆదివాసీల అస్తిత్వం, సంస్కృతి సాంప్రదాయాలు కాపాడబడాలంటే ఆదివాసి హక్కులు పేసాచట్టం ఉండాలంటే, అటవీ హక్కులు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోంరం కోటేశ్వర్ ఆదివాసులకు పిలుపునిచ్చారు బోథ్ మండలంలోని పట్నాపూర్, ఇన్కర్పల్లి, నక్కలవాడ, రేండ్లపల్లి, కొత్తపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో పర్యటించి ఆదివాసులతో వారి సమస్యల అడిగి తెలుసుకున్నారు బిజెపి అధికారంలోకి వస్తే ఆదివాసులను కాపాడుతున్న చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, ఆదివాసులను అడవుల నుండి వెళ్లగొట్టే నూతన ఫారెస్ట్ చట్టాన్ని తీసుకువచ్చి ఒకే దేశం ఒకే చట్టం పేరిట ఆదివాసుల అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని మొదటిసారి ఆదిలాబాద్ చరిత్రలోనే ఆదివాసీ మహిళలకు పార్లమెంట్ అభ్యర్థిగాకాంగ్రెస్ పార్టీ కేటాయించిందని ఆత్రం సుగుణ గారికి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, జలై జాకు , జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, డి రాంచందర్ ఆదివాసి గ్రామ పట్టేళ్లు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# నమ్మించి గొంతుకోసే ద్రోహి కడియం శ్రీహరి...

**- దళితులను మోసం చేసిన ఆరూరి రమేష్...**
**- కాంగ్రెస్,బిజెపి పార్టీ అభ్యర్థులకు పార్లమెంట్ ఎన్నికలలో చుక్కలు చూపించాలే...**
**- వరంగల్‌లో గులాబీ జెండా ఎగురెయ్యాలే...**
**- బిఆర్ఎస్ వరంగల్ పశ్చిమ పార్టీ కార్యకర్తల స్థాయి సమావేశంలో గులాబీ నేతలు...**





హనుమకొండ/ప్రజాదర్బార్: బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం బాలసముద్రం లోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత మాజీ కుడా చైర్మన్ మర్రియాదవ రెడ్డి వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా. సుధీర్ కుమార్ , మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. కేసీఆర్ బీఆర్ఎస్ తరపున బరిలో నిలిపిన సుధీర్ కుమార్ గెలిపిద్దామని,ప్రస్తుతం తెలంగాణ మొత్తం వరంగల్ వైపు చూస్తోందనీ, కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్‌పూర్ చెరువులు, రిజర్వాయర్ల బుదుగుల్లో తొక్కుదామని,కడియం శ్రీహరి ఇటు దళితులు, అటు పద్మశాలి, బైండ్ల జాతి ప్రజల ఆత్మ గౌరవం దెబ్బతిస్తుండనీ,టీడీపీ హయాంలో నేలంచాలు తీసుకుండనీ, ఇప్పుడు నేను సత్య హరిశ్చంద్రుడినిఅని అంటున్నాడని ఆయన అన్నారు.కడియం శ్రీహరి దళిత ద్రోహి, దళిత దొర,2009 లో కడియం ను ఓడగోడితే వైస్సార్ మెచ్చుకున్నారనీ, ఉమ్మడి రాష్ట్రంలోని టీడీపీ వాళ్ళు మెచ్చుకున్నారనీ,కడియం శ్రీహరికి అహంకారపూరితమైన, కుట్ర పూరితమైన మనిషి అని రాజయ్య అన్నారు.నేను రోషం ఉన్నవాడిని, తొడగొట్టి, మీసం తిప్పి సవాలు చేస్తున్న దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో నిలబడు, నా పని అంతా కడియం శ్రీహరిని రాజకీయంగా సమాధి చేయడం, నేను నిండా మునిగి ఉన్నా, నన్ను ప్రజలల్లో పల్చన చేసిండు, ఇబ్బంది పెట్టిండనీ కడియంపై రాజయ్య ఫైర్ అయ్యారు. 14 ఏండ్లు కడియంను ఓడించిన, ఉద్యమం లో నాకు ఉద్యమకారుడు అండ గా ఉన్నారు.తెలంగాణతో పేగు బంధం కోసం పోరాడిన.తెలంగాణ కోసం 1969 లో పోరాడన,తెలంగాణ కోసం ఆనాటి అధికార కాంగ్రెస్ కు రాజీనామా చేశా,కడియం శ్రీహరి గుంట, జిత్తులమరి నక్క, విషపు ఆలోచనలు కలిగిన వ్యక్తి,అయితే కడియంపై మూడు సార్లు 12000, 33000, 58000 వేల మెజార్టీతో గెలిచిన దళిత ఉద్యమంలో పాల్గొన్న, కెసిఆర్ నాకు దేవుడు, నన్ను ఉప ముఖ్యమంత్రి చేసిండు, కానీ పెద్ద కుట్రదారుడు కడియం నాపై కుట్రలు చేసి పదవి, స్థానం లాక్కున్నాడు,నాటి నుంచి నేటి వరకు నేను ఏ పార్టీలకు పోతే, నా వెనకే వస్తున్నాడు. కడియంతో ఏ సీటులో ఆయిన ఏ స్థానానికైనా నేను పోటీ సిద్ధం,నన్ను మానసిక బాధ , క్షోభకు గురిచేసిండు, కష్టాల్లోకి నెట్టిండు, కానీ నా కొన ఊపిరి ఉన్న సమయంలో దేవుడు కెసిఆర్ నుంచి పిలుపు వచ్చింది. కడియం పెద్ద సారు , చిన్న సారు దగ్గర మూటలు తీసుకుండు మోసం చేసిండు.రోషం, పౌరుషం తో మాట్లాడుతున్న పోరాడుదాం రా కడియం అని రాజయ్య అన్నారు. కెసిఆర్ ని మోసం చేసిన కడియంను ఓడించి కెసిఆర్ కి వరంగల్ బలం ఏంటో చూపాలి,వరంగల్ నిరూపించుకునేందుకే నన్ను రాజకీయాల్లోకి నాడు ప్రణయ్ భాస్కర్ ఆహ్వానం అందించారు. ఉద్యమ సమయంలో వినయ్ భాస్కర్ మిత్రుడయ్యాడు.టీడీపీ హయాంలో నన్ను స్టేషన్ ఘన్‌పూర్‌లో నిలబడమని అడిగితే తిరస్కరించాను. కడియం పేరు ప్రతిపాదించా,ఇప్పుడు చింతిస్తున్న అని రాజయ్య అన్నారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమం, 10 ఏండ్ల పాలన చెబుతూ ఎన్నికల్లోకి వెళ్తాం,బరాబర్ పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజాక్షేత్రం లో ఎండగడుతాం,పార్టీ కార్యకర్తలు, ప్రజలే ద్రోహుల గురించి,మాటాడు అన్న అంటున్నారు,కడియం వ్యవహార శైలి పచ్చని చేను కాడ దొబ్బితింటా,వెచ్చగా పంట అనే తీరు,బడిలో పిల్లలు తప్పు చేస్తే టీచర్ కొడుతారు, ఇటీవల ఒక సోషల్ మీడియాలో టీచర్ తప్పు చేస్తే పిల్లలు , వారి తల్లిదండ్రులు కొడుతున్న వీడియో చూశా, కానీ నేను కొట్టుమని చెప్పను, వారికి బుద్ధి వచ్చేలా ఓటుతో బుద్ధి చెప్పాలి.కడియం శ్రీహరి అనే వ్యక్తి నాడు చంద్రబాబును, స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన ఇద్దరు రాజయ్య లపై కుట్ర చేసిండు,నాడు, ఎన్టీఆర్, లక్ష్మీ పార్వతి కాళ్లు మొక్కి మంత్రిపదవి తెచ్చుకున్నాడు. అనంతరం వారిద్దరికీ వెన్నుపోటు పొడిచి చంద్రబాబు పంచన చేరిండు, తర్వాత ఆయన్ని మోసం చేసిండు.ఇక బీజేపీ అభ్యర్థి రమేష్, శ్రీహరి మధ్య గురు శిష్యుల సంబంధం, ఇద్దరూ ఇద్దరే పార్టీకి నష్టం చేకూర్చిన వారే,పార్టీలో కొందరికి పదవులు, బాధ్యతలు అప్పగించినప్పుడు బాధ, ఆవేదన, అవమానాన్ని క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా భరించినం, పార్టీ లైన్ ఏనాడూ దాటలే,కడియం బిడ్డకు టికెట్ కూడా ఇస్తే పని చేశాం,కాంగ్రెస్ ప్యాకేజీ ఇచ్చి. ఆ పార్టీలో చేరావు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రెట్టింపు పట్టుదలతో పని చేయాలి,కడియం శ్రీహరి అనే వ్యక్తి అహంకారం - మోసం - కుటిల రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్, దమ్ముంటే శ్రీహరి దళిత లకు ఎం చేశావు, దళిత ఉద్యమం కు ఎం చేశావు, మంద కృష్ణ ఉద్యమాన్ని చీల్చినవ్,కడియం శ్రీహరి చరిత్ర నీచ నికృష్టమైన చరిత్ర అవకాశవాది శ్రీహరి,తెలంగాణ వస్తుందని తెలిసి నాటి టీఆర్ఎస్ లోకి వచ్చాడు. కెసిఆర్ చేరదీశారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, బిడ్డకు ఎంపీ టికెట్ ఇచ్చాడు.కానీ మోసం, ద్రోహం చేసి పోయిండు.

కడియం శ్రీహరికి దమ్ముంటే వెంటనే రాజీనామా చెయ్ బిఆర్ఎస్ పార్టీ భిక్ష,నీ ఎమ్మెల్యే పదవి,బ్రాండ్, బ్రాండ్ అంటావు కదా, నీకే బ్రాండ్ ఉంటే రాజీనామా చేసి గెలువు,బీఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు ఆందోళన చెందవద్దు. పోయేవాళ్లు పొతే పోయేదేమీ లేదు.నేను పార్టీని - కార్యకర్తలను పట్టుకొని ఉంటా ,కాంగ్రెస్ శాసనసభ్యులు 4 నెలల్లో 4 రూపాయలు తేలే ఎన్నికల తర్వాత పశ్చిమలో జరిగిన అభివృద్ధి, తెచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధం.పార్టీ కార్యాలయం జోలికి వస్తే ఊరుకోం, అధికారం లో ఉండగా రివెంజ్ పాలిటిక్స్ చేయాలె,పార్టీ శ్రేణులకు అండగా ఉంటా, అందరం కలిసి కట్టుగా పోరాడుదాం. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి , జెడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. నేను పార్టీ కార్యకర్తనే,కేసీఆర్ వెంట 2001 నుంచి నడిచాను.కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై పోటీ చేసి గెలిచారు. వెంటనే పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి,ప్రస్తుతం జరుగుతున్న కడియం కావ్య నాన్ అనే అంశం జోలికిపోను కానీ, నేను పక్కా లోకల్ , మాదిగ సామాజికవర్గ బిడ్డను, ఉద్యమకారుడిని, పశ్చిమ బిడ్డను, విద్య ఇక్కడే , గల్లీ గల్లీ తెలిసిన వాడిని,నాకు పోటీ కడియం కావ్య కాదు, నేను జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తాను, కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి. ఇద్దరం బరిలో నిలుద్దాం.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణకు, ప్రజలకు చేసింది ఏమీ లేదు. కేవలం మాయమాటలు చెప్పి మోసం చేశారు.చాలా కాలంగా వరంగల్ ప్రజలు భిన్నమైన తీర్పు ఇస్తున్నరు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ మూడు ముక్కలు అవుతుంది.పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి కొట్లాడుదాం.తెలంగాణ కోసం కోట్లాడిన బీఆర్ఎస్, ఉద్యమ పార్టీనే గెలిపించుకుందాం.బీజేపీ, కాంగ్రెస్ హయాంలో పరిశ్రమలు రాలే,బీజేపీ తెలంగాణ హక్కగా రావాల్సిన విభజన హామీలు అమలు చేయలేదు,యువత ఆలోచించాలి, 10 ఏండ్ల తెలంగాణ పాలనలో జరిగిన అభివృద్ధి, కేంద్రంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేయండి,రాముడు పేరు చెబుతున్నారు. ప్రజలపై పన్నులు, ధరల భారం మోపుతున్నారు. దేశాన్ని రావణ కాష్టం చేస్తున్నారు. మోడీ ఏ వర్గానికి చేసింది ఏమీ లేదు, ఆహార సూచిలో , నిరుద్యోగ సూచిలో భారత్ అట్టడుగు స్థానంలో ఉందికడియం, ఆరూరి గురుశిష్యులు , వారు ప్రజలను, పార్టీని మోసం చేసిన వారే,తెలంగాణ కోసం కొట్లాడిన బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారుడినైన నన్ను ఆదరించడండి అని సుధీర్ కుమార్ అన్నారు.కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్...



హనుమకొండ/ప్రజాదర్బార్: హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం తనిఖీ చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నారాయణగిరి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం తో పాటు వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు వివరాలను అధికారులను, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రోజు ఎంతెంత ధాన్యం వస్తుందనే వివరాలతో పాటు తేమ శాతం, గన్నీ సంచులు, తూకాలు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాల నమోదు, ఏర్పాట్ల వివరాలను కలెక్టర్ అధికారులను, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏవైనా ఇబ్బందులు తలెత్తితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధశుక్ల, డిఆర్డిఓ నాగ పద్మజ, డీఎస్ఓ వసంత లక్ష్మి, ఇతర అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## విబిసిటీ అపార్ట్మెంట్ లో అగ్నిప్రమాదం



అల్వాల్, ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్): అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారం విబిసిటీ అపార్ట్మెంట్ లోని ఓబ్లాక్ లో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. అందులో నివాసం ఉండే జిహెచ్ఎంసి ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇల్లు తాళం వేసి ఉండడంతో పక్కింటి వారు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో తాళం పగల కొట్టి మంటలను ఫైర్ సిబ్బంది అర్పారు. ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. మంటలకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## భోగారంలో కాంగ్రెస్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

కీసర, ఏప్రిల్ 19, ప్రజా దర్బార్:మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కీసర మండల కాంగ్రెస్ పార్టీ కోలా కృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడీ విజయ్ ఆధ్వర్యంలో కీసర మండల పరిధిలోని భోగారం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అంబానీ,అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. పేదరికం,నిరుద్యోగం తగ్గాలన్నా పేదలకు ఉపాధి హామీ ద్వారా కూలి గ్యారంటీ దక్కాలన్నా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భైరవపురి ఆలయ శంకుస్థాపన





యాదాద్రి(బీబీనగర్)ఏప్రిల్ 19(ప్రజాదర్బార్) మండలం లోని మగ్దూంపల్లి లో కుర్తాళం పీఠాధిపతులు జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారి స్వహస్తాలతో, శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో శుక్రవారం భైరవపురి దేవాలయ శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ స్వర్ణాకర్షణ భైరవ, మహాలక్ష్మి కుబేర, వారాహి, మాతంగి దేవతలతో మహా దివ్య క్షేత్రంగా దేవాలయ నిర్మాణము జరుగుతుందని తెలిపారు. జగద్గురువులు శ్రీ స్వామి వారు మాట్లాడుతూ భైరవపురి దేవాలయ ప్రాంగణమంతా ఒక ఆధ్యాత్మిక చింతనతో, ధ్యానము చేసుకోవడానికి ఒక మంచి క్షేత్రముగా ఉంటుందని తెలిపారు. భక్తులు ప్రతినిత్యము వచ్చి సాధన చేసుకోవడానికి అనుకూలంగా వున్నదని తెలిపారు. పీఠ పురోహితులు మాచవోలు రమేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమములో పీఠ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్, సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్, బిజెపి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, మాతాజీ అద్వైతానంద, శ్రీనివాస్, ఎంఎవి శర్మ, శ్రీకాంత్, కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీపరులకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి...

**హనుమకొండ అదాలత్ జంక్షన్ లో మానవహారం...**

**వినూత్న రీతిలో పెద్ద ఎత్తున అవగాహన,ఆలోచింప చేసిన కళాకారుల పాటలు...**

**ఓటు నమోదు శాతాన్ని పెంచాలని కోరిన జిల్లా పాలన అధికారి సిక్తా పట్నాయక్...**

హనుమకొండ/ప్రజాదర్బార్:ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు వచ్చే నెల మే పదమూడున జరుగబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాల్లో వివిధ రూపాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం రోజున అదాలత్ జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఓటు ప్రాముఖ్యతపై అవగా హన కల్పించడం జరిగింది.మానవహారం ప్రతిజ్ఞ అనంతరం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వారు కోరుకునే సుస్థిరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్నీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సమర్థత, పారదర్శకత, బాధ్యతాయుతంగా, జవాబుదారీతనం కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు.అయితే ఓటరు మాత్రం నాయకులిచ్చే కానుకలు, డబ్బులకు లొంగకుండా తల్లి లాంటి ఓటును అమ్ముకొని మోసపోవద్దని, తాత్కాలిక అవసరాలకు లొంగిపోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవాలంటే ఓటర్లే కీలకమని ఆలోచించి, ఆత్మశోధన చేసుకొని ఓటు వేయాలని అన్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో శారీరక దివ్యాంగులు, చూపు లేని, మరియు బధిరులకు వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు వీల్ చైర్, ర్యాంపు, సంకేత భాష, మరియు బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్ లాంటి సౌకర్యాలు, మరియు వయో వృద్ధులకు వాలంటీర్ల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా నోడల్ అధికారి, క్షేత్ర స్థాయి అధికారులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుటకు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి సమాచారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన ఓటమ్మ ఓటు ఓట మ్మ ఓటు చందా మామయ్యలో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ఆయుధం తదితర పాటలు ఆకట్టుకున్నాయి , ఓటు ఫర్ ష్యూర్ , నేను తప్పకుండా ఓటు వేస్తాను, లాంటి నినాదాలతో అదాలత్ ప్రాంతం మారుమోగింది, అనంతరం జిల్లా ఉన్నతాధికారులు గాలిలోకి బెలూన్లని వదిలివేసారు. కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, రాధికా గుప్త,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్డీవో నాగపద్మిని, జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ, అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామ్ రెడ్డి, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు భాను ప్రసాద్, ఐఅండ్పిఆర్ డిఈ భూపాల్ రెడ్డి, జిల్లా స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, సెర్ప్, మెప్మా అధికారులు, పాల్గొన్నారు



# మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కైవసం ఖాయం

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి





కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని, అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యమని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేసారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తథ్యమని మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్ఐజి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా స్పష్టం చేసారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేకరులతో అధికారికంగా సమావేశాలు నిర్వహించేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం నియామకం



కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల తర్వాత కూకట్పల్లి నియోజకవర్గంలో జరిగిన చెరువుల కబ్జాలను బట్టబయలు చేస్తామని, అవినీతి, అక్రమాలను బయటకు తీస్తామని టీపీసిసి అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం స్పష్టం చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల కోసం స్థానిక నాయకుల సమన్వయంతో మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై విలేకరులతో అధికారికంగా సమావేశాలు నిర్వహించేందుకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగంలను నియమించినందుకు వారు టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం, పేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముందుంటుంది

## - కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్



కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం, అభివృద్ధితో పాటు పేద ప్రజలకు సేవ చేయడంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ముందుంటుందని పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆమె కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ కోఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి అధ్యక్షతన అల్లాపూర్ డివిజన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ

కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని గుర్తిస్తామన్నారు. ఎంపీ సీట్లు గెలుచుకోవడం ద్వారా తెలంగాణలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. నాకోసం మీరు ఒక నెల కష్టపడితే మీకోసం నేను ఐదు సంవత్సరాలు పని చేయడానికి సిద్ధంగా ఉన్నా అన్నారు. కార్యకర్తల కృషిని పార్టీ ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటుందన్నారు. కూకట్పల్లిలో 100 పడకల ఆసుపత్రి కాలేజీ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరింపబడతాయన్నారు. సర్వే రిపోర్ట్ లు అన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్నాయని లక్ష మెజార్టీతో ఎంపీ సీటు గెలుస్తామని రమేష్ పేర్కొన్నారు కార్యకర్తలు ఏమరుపాటుగా ఉండకూడదు అన్నారు. అనంతరం

మూసాపేట్ లో ఏర్పాటు చేసిన పార్లమెంటు ఎన్నికల కార్యాలయాన్ని కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ ప్రారంభించారు. సమావేశాల్లో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం,బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రదారులకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాదర్బార్) :106 మంది ఉద్యోగుల సస్పెన్షన్ నిర్ణయంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డి స్పందిస్తూ రాజకీయ కుట్రదారులకు హైకోర్టు చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చిందని అన్నారు. సిద్ధిపేట జిల్లాలో 106 మంది ప్రభుత్వ ఉద్యోగులపై విధించిన సస్పెన్షన్ పై హైకోర్టు స్టే విధించడం, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ వంటి రాజకీయ కుట్రదారులకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదనీ, స్వార్థ బుద్ధితో 106 కుటుంబాల్లో దుఃఖం నింపి నప్పటికి, ధర్మమే గెలిచిందని అన్నారు. వాస్తవాలు ఎప్పటికైనా



వెలుగు చూస్తాయన్నారు. కుట్రలు ఎప్ప టికైనా బయటపడతాయని మరోసారి నిర్ధారణ అయ్యిం దన్నారు. బాధింపబడిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన లేదని, తుది తీర్పు కూడా ఉద్యోగులకు అనుకూలంగా వస్తుంద న్నారు,

## జిల్లాకు కేటాయించిన ఈవీఎం లను క్లోస్డ్ కంటైనర్ లో జుక్కల్, ఎల్లారెడ్డి నియోజక వర్గాలకు తరలిస్తున్నాం:జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి ఏప్రిల్ 19 శుక్రవారం పోలిసు కార్యాలయం సమీపంలోని ఈవీ ఎం ల తరలింపును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టారు. ఈనెల 3 న ఇవిఎం ల మొదటి రాండమైజేషన్, ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేయగా నియోజక వర్గాలకు వాటి తరలింపును నేడు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈవి ఎం యంత్రాలపై అపోహలను తొలగించి, పార దర్శకత తీసుకువచ్చేందుకు ఎన్నికల కమీషన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించిందని, ఏ ఈవి ఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారు. జుక్కల్ నియోజక వర్గానికి 318 చొప్పున బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 357 వివిప్యాట్ లను తరలిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎలారెడ్డి నియోగాజక వర్గానికి 337 చొప్పున బ్యాలట్,కంట్రోల్ యూనిట్లను,378 వివిప్యాట్ లను క్లోస్డ్ కంటైనర్ లో తరలిస్తున్నామన్నారు. నియోజక వర్గానికి 33 చొప్పున బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, 372 వివిప్యాట్ లను కేటాయించామని , మరి 199 బ్యాలెట్ యూనిట్లు, 147 కంట్రోల్ యూనిట్లు, 71 వివిప్యాట్ లు జిల్లా కేంద్రంలో రిజర్వులో ఉంచుతున్నామన్నారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ దగ్గరుండి పర్యవేక్షిస్తూ .